విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శుక్రవారం 18 అక్టోబరు, 2024. 4 పేజీలు

పల్లెపండుగతో గ్రామీణాభివృద్ధికి శ్రీకారం:ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో పల్లె టూళ్ళు ప్రగతిబాట పట్టనున్నాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లెపండుగ కార్యక్రమంలో పాల్గొనేందుకు మైపాడుకి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి పడమరపాళెం మత్స్యకారులు ఘన స్వాగతం పలికారు. పడమరపాలెంమత్స్యకార కాలనీలో నిర్మిస్తున్న బంగారమ్మ ఆలయ భూమి పూజకార్యక్రమంలో పాల్గొన్న అనంతరం 10 లక్షల వ్యయంతో మైపాడు గ్రామంలో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం 82 లక్షల వ్యయంతో ఇందుకూరు పేటమండలం లోని వివిధ గ్రామాలలో జరగనున్న అభివృద్ధి పనులకుఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆగష్టు 23 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభల ద్వారా తీర్మానాలు చేసి13,326 గ్రామ పంచాయితీల్లో 4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులుచేస్తూ పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేదిశగా కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగేంద్ర రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఇ ఖాదర్ మస్తాన్, టీడీపీ నాయకులు రావెళ్లవీరేంద్రనాయుడు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కైలాసం ఆదిశేషారెడ్డి, పివిఎల్ రావు,దువ్వూరు రాధాకృష్ణా రెడ్డి, గుడి హరి కుమార్రెడ్డి, మత్స్యకారసంఘాల పెద్దకాపులు పాల్గొన్నారు.

సోమవారం నాటికి ఇసుక ధరలు సాధారణ స్థితికి చేరుకోవాలి: మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కలెక్టరేట్లోని శంకరన్ హాల్లోపి కె పాడు,మినగల్లు, ఇరువూరు, పల్లిపాడు ఇసుక రీచ్లల్లో కూలీలఖర్చులు ,లోడింగ్చార్జీలు, రవాణా చార్జీలు తదితర పనులు చేయుటకు దాఖలైన టెండర్ల పరిశీలన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ కేవలం రవాణా ఖర్చులు భరిస్తూ ఇసుకను ఉచితంగా ఇవ్వాలనే ధ్యేయంతో ప్రభుత్వంపని చేస్తుందన్నారు. ఇటీవలి క్యాబినెట్ సమావేశంలో కూడా ముఖ్యమంత్రి ఇసుక పంపిణీ విషయమై స్పష్టమైన ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు అవసరమైన వారికి ఇసుకను ఉచితంగా అందించుటకు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఈనెల 21వ తేదీ నాటికి ఇసుక ధరలు సాధారణ స్థితికి ఖచ్చితంగా చేరాలన్నారు. ఇసుక రీచ్ ల విషయమై అక్టోబర్15 వరకు ఎటువంటి చర్యలు చేపట్టరాదని సుప్రీంకోర్టు, హరిత ట్రిబ్యునల్ ఆదేశాలున్నందున, ప్రస్తుతం ఇసుక పంపిణీకి తదుపరి చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో మొత్తం పది స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు ఓపెన్ రీచ్ లలో దాఖలైన టెండర్ల పరిశీలన జాయింట్ కలెక్టర్ సమక్షంలో వీడియో సాక్షిగా పరిశీలన జరుపుతున్నామన్నారు. నిబంధనల మేరకు కూలీలకు చెల్లించాల్సిన కూలీ ఖర్చులు, లోడింగ్ అన్లోడింగ్ చార్జీలు, రవాణా చార్జీలు, ఆయిల్ ఖర్చులుతదితరఅన్నిఖర్చులను పరిగణలోకి తీసుకొని ధరలు నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఆయా ఖర్చులను గమనంలోకి తీసుకోకుండా అతి తక్కువ ధర కోట్ చేసిన వారిని ఎంపిక చేయలేమని, వారి సాంకేతిక అర్హతలను పరిశీలించిన పిదప నిబంధనలకు లోబడి మాత్రమే ఎంపిక చేయటం జరుగుతుందన్నారు. తక్కువ ధరకోట్చేసి, అనంతరం ప్రజలను ఇబ్బంది పెట్టే ఎటువంటి చర్యలను ప్రోత్సహించమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి : మంత్రి ఆనం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు నగరంలోనిక్యాంపు కార్యాలయంలో అనుమ సముద్రంపేట మండల పార్టీ నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి హాజరైన అనుమ సముద్రంపేట మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు అనుమ సముద్రంపేట మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సభ్యత్వనమోదుపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన మంత్రి ఆనం గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాల మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామన్నారు. ప్రతిఒక్క కార్యకర్త కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలన్నారు. పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేయాలన్నారు. రెండేళ్ల పార్టీ సభ్యత్వానికి100/- ఆన్లైన్లోనే చెల్లించి సభ్యత్వం చెల్లించిన ప్రతిఒక్క కార్యకర్త సంక్షేమానికి పార్టీ కృషి చేస్తోందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో రాబోయే ఐదేళ్లలో పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటు, వివిధ రెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటు, స్కిల్ కళాశాల ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఆత్మకూరులో ఈ ఏడాది నుంచి బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ప్రారంభిస్తున్నామన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఆలయాల మరమ్మతులకు 5 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తాం. నాయకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆలయాల అభివృద్ధికి ముందుకు రావాలన్నారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపాధి హామీపనులు, ఇరిగేషన్ పనులను మొదలు పెట్టనున్నామన్నారు. నాయకులందరూ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను సూచించాలన్నారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరికొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. పారదర్శకంగా టెండర్ల ద్వారా లాటరీ పద్ధతిలో మద్యం షాపులను కేటాయించామన్నారు .ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా సరికొత్త మద్యం పాలసీని తీసుకొచ్చి పేదవాడి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన అన్ని బ్రాండ్ల మద్యాన్ని క్వార్టర్ బాటిల్రూ.99కే అందుబాటులో ఉంచుతున్నామన్నారు. రాష్ట్రంలోని యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి ఇండస్ట్రియల్ ప్లాలసీని ప్రవేశపెట్టారు. ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నాం ఎడ్లబండ్లు ,ట్రాక్టర్లు ఉన్నవారు వ్యక్తిగత అవసరాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లవచ్చునన్నారు. ఏఅధికారి కూడా అడ్డుకోరు ఎవరైనా అడ్డుకుంటే వారిని సస్పెండ్ చేస్తామని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. ఆత్మకూరు అభివృద్ధితోపాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పార్టీ బలోపేతం సభ్యత్వ నమోదుకార్యక్రమాల్లో కూడా కార్యకర్తలు అందరూ భాగస్వామ్యం కావాలి అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఈ సమావేశంలో పలువురు మండల తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : భారతజాతి మొత్తాన్ని ఐక్యంగా ఉంచే గొప్ప భావజాలంగల మహా కావ్యం రామాయణమని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వాల్మీకి మహర్షి జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బిసి నాయకుల తో కలిసి జ్యోతి ప్రజ్వలన అనంతరం మహర్షి వాల్మీకి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలంకరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతజాతి మొత్తాన్ని ఐక్యంగాఉంచే గొప్ప మహాకావ్యం రామాయణమని, అటువంటిసుందర కావ్యాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్రపండుగగాజరుపుకోవడం సంతోషకరమన్నారు. రామాయణాన్ని ప్రతి ఒక్కరూ చిన్నప్పటినుండి వింటూ ఉంటారని,కానీ జీవితంలో ఎదిగేకొద్దీ రామాయణ మహా కావ్యస్ఫూర్తి అందరికీ అర్థమవుతుందన్నారు. భారత దేశంలోని ప్రతి గ్రామంలో రామాయణ ఇతిహాస గాధ వినిపిస్తూ ఉంటుందన్నారు. దేశ మంతటిని ఒకటిగా నిలిపే శక్తి రామాయణ మహాకావ్యానికే ఉందన్నారు.మరో వెయ్యేళ్ళు గడిచినప్పటికీ రామాయణ మహాకావ్యం ప్రజల మనసుల్లో ఎప్పటికీ నిలిచి ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ వసతి గృహాల్లో ఎక్కువగా పేద పిల్లలు ఉంటారని, అటువంటి వసతి గృహాలనుఅభివృద్ధి చేయడానికి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖద్వారా కృషి చేస్తామన్నారు. బీసీనాయకులుచల్లా వెంకట సుబ్బయ్య రామాయణ శ్లోకాలను వీనుల విందుగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ లవన్న, మాజీ ఎమ్మెల్సీ బీసీ నాయకులు బూదాటి రాధాకృష్ణయ్య, వాల్మీకిబోయ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ జిల్లాపరిషత్ ఛైర్మన్ చెంచల్ బాబు యాదవ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఇంచార్జి అధికారి ప్రసూన, సాంఘిక సంక్షేమ శాఖడిడి శ్రీనివాసులు, జనార్ధన్, నాగరాజారావు, వెంకట సుబ్బయ్య, హజరతయ్య, కోటేశ్వరరావు, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి నియోజకవర్గంలో పల్లె పండగ

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురం మండలంలో జరిగిన "పల్లెపండగ కార్యక్రమం"లో అధికారులు, కూటమి నేతలతో కలిసి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా రూ.21.68 లక్షల ఉపాధి హామీ నిధులతో గొట్టిగుండాల గ్రామంలో, రూ.10.20 లక్షల ఉపాధి హామీ నిధులతో ఉప్పులూరు గ్రామంలో మరియు రూ.16 లక్షల ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శిలాఫలకమును ఆవిష్కరించి, భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.

టిడిపి నేతల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి రూరల్: కావలి మండలం గౌరవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు మేదరమెట్ల ఈశ్వర్ రెడ్డిని గురువారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో నెల్లూరు ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకొని ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను ఎమ్మెల్యే పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరారు. అనంతరం అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇండ్ల సూర్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని విధాలు తమ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పమిడి రవికుమార్ చౌదరి, గౌరవరం టిడిపి నాయకులు చింతం బాబుల్ రెడ్డి, సూరే శ్రీనివాసులు రెడ్డి, అశోక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వరి పంట సాగుకు సమాయత్తమైన రైతులు

విశాలాంధ్ర-జలదంకి: వరిపంట సాగుకు జలదంకి మండల రైతాంగం సమాయత్తం అవుతున్నారు.వరి నారుమడులు పోసెందుకు విత్తనాలు,నారుమడులు సిద్ధం చేసుకుంటున్నారు.గత ఏడాది తీవ్ర వర్షాభావం, సోమశిలప్రాజెక్టు జలాలు జలదంకి మండలానికి కేటాయించక పోవడంతో పొలాలు బీళ్ళు మారాయి.రెండు,మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు జలకళను సంతరించు కున్నాయి.ఈ క్రమంలో రైతన్నలు పంటల సాగుకు సమాయత్తం అవుతున్నారు.

విజయవాడ వరద బాధితులకు చేయూత

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణంలోని జవహర్ భారతి యాజమాన్యం అధ్యాపక బృందం విద్యార్థులు కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం లక్ష రూపాయలు సేకరించి బుధవారం కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి చెక్కును అందజేశారు. విజయవాడ వరద బాధితులకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన జవహర్ భారతి యాజమాన్యానికి అధ్యాపక బృందానికి విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. చెక్కును అందజేసిన వారిలో జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం నాయుడు, పిడి మాల్యాద్రి, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ భ్యూలా, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సామ్యూల్ రాజ్, భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ పి నాగేశ్వరరావు, షేక్ ఆయబ్ అహ్మద్ పాల్గొన్నారు

వరద బాధితులకు విశ్వోదయ సంస్థల వితరణ

విశాలాంధ్ర -కావలి : సమాజంలో ఏ ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తమ వంతుగా చేయూత నివ్వడంలో విశ్వోదయ మొదటి నుండి ముందంజలో ఉంటుంది. ఇటీవల విజయవాడ పరిసర ప్రాంతంలో సంభవించిన వరదల కారణంగా జరిగిన భారీ ప్రాణ,ఆస్తి,పంట నష్టాలకు చేయూతగా విశ్వోదయ విద్యాసంస్థలు ఈరోజు కావలి శాసనసభ్యులు శ్రీ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి లక్ష రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. ఈ విరాళాన్ని స్వచ్ఛందంగా విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, జవహర్ భారతి జూనియర్ కళాశాల, జవహర్ భారతి డిగ్రీ కళాశాల మరియు జవహర్ భారతి నర్సింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సమకూర్చారు. ఈ చెక్కును జవహర్ భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి.సుబ్రహ్మణ్యం నాయుడు చేతులమీదుగా ఎమ్మెల్యే కి అందజేయడం జరిగినది. వీటితో పాటు స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డాక్టర్.ఆర్. మల్యాద్రి గారు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ రాజ్, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ బ్యూలా,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ నాగేశ్వరరావు, అయూబ్ అహ్మద్ మరియు డిగ్రీ కళాశాల లైబ్రేరియన్ .బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్వోదయ విద్యార్థినీ విద్యార్థులను మరియు యాజమాన్యంను ఎమ్మెల్యే అభినందించారు.

మహంకాళిగా పోలేరమ్మ అమ్మవారు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు కోదండరాంపురం దేవాంగ వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి నూతన పంచలోక విగ్రహ ప్రతిష్ట సందర్భంగా గురువారం ఖడ్గమాల లలిత త్రిశతి పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగానాశిన, శివకేశవ గౌడ్, భాగ్యమ్మ ఉభయ కర్తలుగా వ్యవహరించారు. భారీగా మహిళలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. అర్చకులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ యం.సుభద్ర, ఆధ్వర్యంలో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు కార్యాలయంలో మహర్షి వాల్మీకి చిత్రపటానికి తహశీల్దార్ సుభద్ర, పూలమాలవేసి నివాళులు అర్పించారు శ్రీ మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ జి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి సాహిత్యంలో పేరు ఎన్నిక గల కవి, రామ రామ అని తపస్సు చేసిన వారు మహర్షి, అలాగే రాముడు జీవిత చరిత్రను రామాయణముగా వ్రాశాడని, ఈయనను సంస్కృత భాషకు ఆదికవిగా గుర్తించారని, వాల్మీకి రామాయణమును తెలుగు అనువాదము కీర్తిశేషులు పురిపండా అప్పలస్వామి వాల్మీకిగా పిలవబడుతున్న మహర్షి పేరు రత్నాకరుడు ,అలాగే వాల్మీకి రాసిన రామాయణం అంటే భారతీయులకు అత్యంత విశ్వాసమని వివరించారు. రామాయణం వాల్మీకిచే వ్రాయబడి 24,000 శ్లోకాలు ఏడు ఖండాలు కణాలు ఉన్నాయని దాదాపు రామాయణం 4,80,002 పదాలతో రూపొందించబడిందని వివరించారు. అనంతరం ఆయన జీవిత చరిత్రను వివిధ రకాలుగా వ్యవసాయ కళాశాల మూడవ సంవత్సరం విద్యార్థులు ఆరిఫా, జ్ఞానేశ్వరి,దివ్య ,సత్య సమీరా, ధరణశ్రీ మారుతి ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జి సురేంద్ర, కార్యదర్శులు కార్యాలయం సిబ్బంది జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ జి రమేష్ ,డాక్టర్ దుర్గాప్రసాద్ ,సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ గోపికృష్ణ బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దుప్పట్లు వితరణ

విశాలాంధ్ర-కావలి: కావలి పట్టణం రామమూర్తి పేటలోని ప్రాథమిక పాఠశాలలో పునరావాసం పొందుతున్న వరద బాధితులకు సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం వలేటివారి పాలెం మండలం,శాఖవరం గ్రామం నివాసులు జి ప్రవీణ్ కుమార్ జయంతి సందర్భంగా వారి బావ గుడ్లూరు మండలం, అమ్మ వారి పాలెం నివాసులు అక్కిలగుంట. రమేష్ సహకారంతో సంయుక్త నృత్య కళానిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత సహాయంతో దుప్పట్లను వితరణగా అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కె .ఆనంద్ కుమార్ సంస్థ సభ్యులు ఎంవివిన్ ప్రసాదరావు, షేక్ ఖాదర్ భాషా , ఏం చంద్రశేఖర్ ,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కె .ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఈ ఇటీవల కావలిలిలో కురిసిన భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లల్లో నీళ్లు చేరి ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి రామ్మూర్తిపేట స్కూల్లో పునరావాస ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పునరావాస కేంద్రంలో ఉన్న వరద బాధితులకు గురువారం సంయుక్త సేవా సంస్థ ద్వారా దాతల సహకారంతో దుప్పట్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు.ఇటీవల విజయవాడ వరద బాధితులకు ఈసంస్థ ద్వారా చేసిన సేవలను అభినందిస్తున్నాను.కావలి శాసన సభ్యులు కావ్య క్రిష్ణా రెడ్డి ఎప్పటికప్పుడు వరద బాధితులకు అండగా నిలిచి సేవలందించడం గొప్ప విషయం అని తెలిపారు.అలాగే సురేంద్ర చేస్తున్న సేవలను, దుప్పట్లు అందజేసిన దాతలను అభినందిస్తూ ఉన్నానని చెప్పారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాల్మీకి జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: టి. ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం వారి ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ మాట్లాడుతూ భారత సమాజానికి ఆదర్శప్రాయమైన గ్రంథం రామాయణం అంటూ రామాయణ కావ్య విశిష్టతలను గుర్చి తెలిపారు. నేటితరం వారందరూ ఈ కావ్యాన్ని తప్పకుండా చదవాలని ఆదర్శప్రాయులైన వ్యక్తులుగా తీర్చిదిద్దబడాలని ఆకాంక్షించారు.తెలుగు విభాగాధిపతి డాక్టర్ కొమ్మనబోయిన సుజాత ఆదికవి మహర్షి వాల్మీకి గుర్చి విద్యార్థులకు తెలియజేశారు. తెలుగు అధ్యాపకులు షేక్ షానాజ్ బేగం రామాయణ కావ్య విశిష్టతను గుర్చి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి. రాజగోపాల్ బాబు,భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎన్. శ్రీహరి,గణిత శాస్త్ర అధ్యాపకులు, కె. శ్రీనివాసులు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు హరీష్ తదితర అధ్యాపక సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉదయగిరి నియోజకవర్గ పల్లె పండగ

(మొదటి పేజీ తరువాయి) రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల తో కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల వ్యవధిలో గ్రామాల్లో నాలుగున్నర వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతునాయని అన్నారు. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, పంచాయతీ వ్యవస్థ ఎంత నిర్వీర్యం అయ్యిందో ప్రజలందరికీ తెలుసన్నారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా కాకర్ల సురేష్ పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, గొట్టిగుండాల, ఉప్పులూరు చింతల దేవి గ్రామ కూటమి నాయకులు,కూటమి కార్యకర్తలు,అధికారులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం డిపోలకు చేరిన రూ 99 రూపాయలు మద్యం

నేటి నుండి మద్యం దుకాణాలలో లభ్యం

విశాలాంధ్ర-కావలి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా 99 రూపాయలకే నాణ్యమైన మద్యం ముందు బాబులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి కూటమి ప్రభుత్వం కట్టుబడి 99 రూపాయలకే మద్యం ఇచ్చేందుకు గురువారం మద్యం డిపోలకు 99 రూపాయల మద్యం చేరింది. రాత్రికి అన్ని షాపులు సరఫరా చేస్తారు.శుక్రవారం నుంచి అన్ని మద్యం షాపుల్లో 99 రూపాయలకే మద్యం లభ్యమవుతుంది. ఇక నేటి నుంచి మద్యం ప్రియులు తక్కువ ధరకే నాణ్యమైన మద్యం కొనుక్కోవచ్చు.

కావలిలో విద్యుత్తు అంతరాయం

: పరుగులు పెట్టిన అధికారులు

విశాలాంధ్ర-కావలి: తుఫాను ప్రభావం వలన భారీ వర్షాలు కురవడంతో కావలి ప్రాంతంలో బుధవారం అనేక చోట్ల విద్యుత్తు అంతరాయం ఏర్పడింది. నాయకులు ప్రజల నుంచి ఏపీ ఎస్పీ డీసీఎం అధికారులకు తీవ్ర ఒత్తిడి రావడంతో విద్యుత్ సరఫరాను పునరుద్ధించడానికి ఏఈ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది పరుగులు తీశారు. కావలి మున్సిపాలిటీ పరిధిలో,ముసునూరు రూరల్ సెక్షన్ లో పలుచోట్ల విద్యుత్ అంతరాయం కలిగింది. కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సైక్లోన్ ప్రభావం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని అధికారులను పదేపదే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. విద్యుత్ అంతరాయంతో ట్రాన్స్కో అధికారులు ప్రజలకు అసౌకర్యం కలగకుండా చేసేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. రాత్రి 11 గంటల వరకు విద్యుత్తు సమస్యలు ఉన్నచోట మరమ్మత్తులు చేసి విద్యుత్తు పునరుద్ధరించారు. అప్పుడు గాని ట్రాన్స్కో అధికారులు ఊపిరి పీల్చుకోలేదు. కొన్నిచోట్ల సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేశారు.

జీతెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 2 జీ తెలుగులో

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: తెలుగు ప్రేక్షకులకు నిరంతరం వినోదాన్ని అందించే ఛానల్ జీ తెలుగు.నటీనటులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగానే 2024 సంవత్సరానికి గానూ ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్సు ఘనంగా నిర్వహించింది. టాలీవుడ్ ప్రముఖులు, జీ తెలుగు తారల సందడితో కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమం మొదటి భాగం ఇప్పటికే ప్రసారంకాగా రెండో భాగాన్ని ఈ ఆదివారం మీముందుకు తెచ్చేందుకు సిద్ధమైంది. అలరించేప్రదర్శనలు, హృదయాన్ని హత్తుకునే క్షణాలు, మరపురాని అనుభవాలతో తెలుగు టెలివిజన్ స్ఫూర్తిని ప్రతిబింబించే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2 అక్టోబర్19 సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానుంది. తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్ 2 మరోసారి వారిని అలరించేందుకు సిద్ధమైంది. ఎనర్జిటిక్యాంకర్స్ సుధీర్, వర్షిణి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆషిక, సౌందర్యల అద్భుతమైన ప్రదర్శ నతో అన్ని సీరియల్ కుటుంబాల ప్రత్యేక ఎంట్రీతో ఘనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. యాంకర్ వర్షిణి జీహీరోలందరితో కలిసి అద్భుతమైన ఉత్సాహం నింపింది. టాలీవుడ్ లవ్లీ పెయిర్ తరుణ్, శ్రియశరణ్ ఎంట్రీ షో మరింత ఆహ్లాదంగా సాగింది. శ్రియ సినిమాల్లోని ప్రసిద్ధిగాంచిన సన్నివేశాలను డ్రామా జూనియర్స్ పిల్లలు రీక్రియేట్ చేసి నవ్వులు పూయించారు.తర్వాత జీ తెలుగు తారల అల్లరి, శ్రియ డాన్స్పెర్ఫార్మెన్స్ షోకి హైలెట్గా నిలిచాయి. ఉత్తేజకరమైన, వినోద భరితమైన, భావోద్వేగ భరితమైన ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది.

ప్రతి గ్రామంలో విధిగా శానిటేషన్ చేయించాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర-కావలి రూరల్ : సైక్లోన్ ప్రభావం వల్ల ప్రతి గ్రామంలో వర్షపు నీరు పారటం వల్ల వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉన్నందున ప్రతి పంచాయతీలోని గ్రామాలలో విధిగా శానిటేషన్ చేయించాలని పంచాయతి కార్యదర్శులకు గురువారం కావలి మండల అభివృద్ధి అధికారి శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు. వర్షం పూర్తిగా నిలిచిపోయిన అనంతరం గ్రామాల్లో పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి పంచాయతీలోని గ్రామాల్లో విధిగా శానిటేషన్ చేసి ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం విధిగా పని చేయాలని కోరారు. ట్యాంక్ లో నీరు నింపిన ప్రతిసారి క్లోరినేషన్ చేపించి పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు.

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - దగదర్తి : మండలంలోని నారాయణపురం గ్రామంలో శ్రీ మాధవయ్య స్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మిస్తున్న ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గురువారం పాల్గొన్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులతో కలిసి విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభం కార్యక్రమంలో పాల్గొని అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, టిడిపి నాయకులు శ్రీహరి నాయుడు, మారుబోయిన వేణుగోపాల్, గోపిసాని శీనయ్య, దేగ అంకయ్య, పులి శ్రీనివాసులు, పులి సురేష్, గద్దగుంట మాధవరావు, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పురాతన కట్టడంపై గుప్త నిధుల ముఠా కన్ను

విశాలాంధ్ర-ఉదయగిరి: సుమారు 600 సంవత్సరాల క్రితం నెల్లూరు జిల్లా ఉదయగిరిని శ్రీ కృష్ణ దేవరాయలు పరిపాలించారు. ఆయన పరిపాలన కాలంలో దుర్గానికి ఈశాన్యంలో ఏనుగులు, గుర్రాలు నీరు తాగేందుకు ఓ తటాకాన్ని నిర్మించారు. దానిని గండిపాలెం చెరువుగా పిలుస్తారు.కట్టకు రెండు వైపులా రాతితో రెండు తూములను అప్పట్లో నిర్మించారు. అవి నేటికీ చెక్కు చెదరక దర్శనమిస్తున్నాయి. ఐతే వాటి నిర్మాణ సమయంలో రాజులు వజ్ర వైడూర్యాలు భూమిలో పాతి నిర్మించి ఉంటారనేది నమ్మకం.కొందరు గుప్తనిధుల ముఠా ఇటీవల పురాతన రెండు తూములను పరిశీలించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.తమిళనాడు ప్రాంతానికి చెందిన ఓ స్వామీజీని తీసుకువచ్చి ఆ ప్రాంతం లో సంచరించినట్లు చుట్టుప్రక్కల గ్రామాల పశువుల కాపరులు తెలిపారు. భారీ యంత్రాలతో పెకలించి పేలుడు పదార్థాలు ఉపయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం.

గిరిజనులకి అండగా ఎన్డీఏ కూటమి

విశాలాంధ్ర-ముత్తుకూరు: అత్యంత దుబ్బరా జీవితాన్ని అనుభవిస్తున్నది గిరిజనులని వారికి ఎన్డీఏ కూటమి అన్ని విధాలుగా అండగా ఉంటుందని జనసేన సర్వేపల్లి సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. గురువారం వెంకటాచలం మండలం లోని కసుమూరు పంచాయతీ పరిధిలో తిప్ప మీద గిరిజనులకి తాగునీటిపరుని రిపేర్ చేపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఐదేళ్ల వైసిపి పాలనలో సర్వేపల్లి నియోజక వర్గంలో గిరిజనులకు కనీసం ఉండటానికి ఇల్లు గాని, రేషన్ కార్డులు గాని, ఆధార్ కార్డులు గాని, ఓటర్ కార్డులు గాని, ఇళ్ల స్థలాలు గాని, ఇచ్చిన దాఖలాలు లేవన్నారు . కోట్ల రూపాయలు విలువచేసే గ్రావెల్ దందా భూమాఫియా , ఇసుక దందా , మైనింగ్ లాంటి విలువైన కోట్ల రూపాయలను దోచుకున్న వైసిపి నాయకులు సర్వేపల్లి నియోజకవర్గం, ఎక్కడ కూడా అభివృద్ధి చేయాలనే ఆలోచన లేకుండా కనీసం తుఫానుల సమయాల్లో పేద బడుగు బలహీన వర్గాలను ఆదుకునే ఆలోచన కూడా లేకుండా ఐదు సంవత్సరాలు కాలయాపన చేయడం జరిగిందన్నారు. ఎన్ డి ఏ కూటమిలో ప్రజా పాలనలో ప్రజలకి చిన్నపాటి వర్షం వచ్చినా సరే వాళ్ళు ఏదైనా ఇబ్బందుల్లో ఉంటే వాళ్ళని అన్ని విధాలు ఆదుకోవడంలో కూటమి జనసేన ఎప్పుడు ముందుంటుందన్నారు . కసుమూరు తిప్ప మీద నివాసముంటున్న చల్ల యానాదులకి ఐదు సంవత్సరాల నుంచి బోరు రిపేర్ అయ్యి తాగడానికి నీళ్లు ఇబ్బంది పడుతుంటే ,వైసీపీ నాయకుడు కూడా స్పందించి వాళ్ళకి బోరు రిపేరు చేయించిన పరిస్థితి లేదన్నారు. నేడు కూటమిలో భాగంగా మేము దగ్గరుండి వాళ్ళకి బోరుని రిపేర్ చేయించి నీళ్లు ఇవ్వడానికి నడుం బిగించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంకా బలంగా పుంజుకుంటుందని, పోరాటంతో పాటు సమాజసేవ ప్రజల యొక్క బాగోగులే లక్ష్యంగా మేమంతా కూడా పనిచేస్తామని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, మండల కార్యదర్శి సందూరి శ్రీహరి ,గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.

కావలి ఎమ్మెల్యేను కలిసిన ఆర్టీసీ ఏడిఎం

విశాలాంధ్ర-కావలి: కావలి ఆర్టీసీ ఏడిఎంగా నూతన బాధ్యతలు తీసుకున్న కల్పనా రెడ్డి గురువారం కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు.

మర్రిపాడులో వాల్మీకి జయంతి వేడుకలు

విశాలాంధ్ర -మర్రిపాడు: మర్రిపాడు తహసీల్దార్ కార్యాల యంలో వాల్మీకి జయంతి వేడుకలు జరిగాయి.తహసీల్దార్ స్వప్న కార్యాలయ సిబ్బంది తో కలిసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల ఘన నివాళు అర్పించారు. డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని పొంగూరు గ్రామ బీసీ కాలనీలో వాల్మీకి బోయ కుటుంబ సభ్యులు వాల్మీకి చిత్ర పటానికి పూలమాలతో నివాళ్ళు అర్పించి, జయంతి ని ఘ నంగా నిర్వహిం చారు. ముందుగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి అందరికి పంచిపెట్టి బాణా సంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని గతంలో టీడీపీ ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందని దానిని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో వాల్మీకి బోయ కుటుంబ సభ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-ఉదయగిరి: వింజమూరు మండల పరిధిలోని బొమ్మరాజు చెరువు లోని తెలుగుదేశం పార్టీ ప్రధాన పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ అన్ని మండలాల తెదేపా నాయకులతో కలిసి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహర్షి వాల్మీకి గారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల మాట్లాడుతూ మూల రామాయణ రచయిత మహా గాయత్రి వరప్రసాదితుడు, వ్యాకరణ చందస్సు కారకుడు, సర్వ ప్రజానీకానికి మార్గదర్శకుడు వాల్మీకిని స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతమని, మహర్షి వాల్మీకి మానవాళి జీవనశైలి గురించి ఎన్నో సంవత్సరాల క్రితమే రామాయణం ద్వారా తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల బోయ సంఘం నాయకులు, తెదేపా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

BAJAJ FINSERV

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : పూనె-అహ్మద్‌నగర్ రోడ్డు, విమన్ నగర్, పూనె-411014

బ్రాంచ్ ఆఫీస్ : ఎంసి ఆర్కేడ్ 26 16 370 మిని బైపాస్ రోడ్డు, కొండయ్యపాలెం, నెల్లూరు-524003.

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

ఎం/ఎస్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకం దారు ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/సహరుణగ్రహీత(లు) బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి నుంచి హామీగాపెట్టిన ఆస్తిపై హోమ్ లోన్(లు)/లోన్(లు) కొరకు తీసుకున్న అసలు మొత్తం అలాగే దానిపై వడ్డీ, వ్యయం చేసిన ఇతర చార్జీలను తిరిగి చెల్లించటంలో విఫలమైన పర్యావసానంగా వారి రుణం(లు) ఫిబ్రవరి-01, 2020న నిరర్ధక ఆస్తులుగా (ఎన్‌పీఏలుగా) మారిపోయినవి. ఇందుకనుగుణంగా సెక్యూరిటైజేషన్ అండ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) మరియు దాని నిబంధనల క్రింద చివరిగా తెలిసిన వారి చిరునామాలకు నోటీసు (లు) పంపడమైనది. అయితే సదరు నోటీసులు అందజేయబడక తిరిగి పంపబడినవి. కనుక ఎప్పటికప్పుడు రుణ సౌకర్యాల కింద వినియోగించుకున్న బకాయిలను చెల్లించవలసిందిగా ఈ ప్రచురణ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)కు ఇందు మూలముగా తెలియజేయడమైనది.

లోన్ ఎకౌంట్ నం./రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) యొక్క పేరు	హామీగాపెట్టిన/తాకట్టు పెట్టిన స్థిర ఆస్తి/ నిర్బంధం విధించే ఆస్తి వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం
లోన్ఎకౌంట్ నం: **P468PR06612276, తేదీ: 31.01.2023** **రుణగ్రహీత'లు/సహ-రుణగ్రహీతలు: 1. నిత్య శ్రీ సూపర్ మార్కెట్, దానికి ప్రాతినిధ్యం వహిస్తున్న యజమాని బూరగడ్డ ప్రసాద్**, ఆర్/ఓ. గ్రౌండ్ ఫ్లోర్ 26 3 ఎ 1738, కె.పి.హెచ్.బి. కాలనీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు-524004 **మరియు** ఆర్/ఓ. ప్లాట్ నెం. 547 2వ వీధి, శ్రీ నిత్యశ్రీ నిలయం, ఇందిరమ్మ కాలనీ, కల్లూరుపల్లి గ్రామం, నెల్లూరు మండలం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-524004 వద్ద కూడా. **మరియు** ఆర్/ఓ. ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, భుజభుజ నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు సిటీ, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ టి.ఎస్.నం.4 ఎల్ఐజి-2, హౌస్ నెం. 176 ఫేజ్-2, అసెస్మెంట్ నెం. 1031108602, ఏపి-524004 నందు కూడా. **మరియు** ఆర్/ఓ. 263-ఎ/1480 హౌసింగ్ బోర్డు కాలనీ, కల్లూరుపల్లి రెవిన్యూ సబ్ వార్డ్ నం.26/3-ఎ నెల్లూరు-524004. **2. బూరగడ్డ శ్రీదేవి భర్త బూరగడ్డ ప్రసాద్, 3. బూరగడ్డ ప్రసాద్ తండ్రి బూరగడ్డ సుబ్బారావు వ.నం.లు 2& 3 ఇద్దరి చిరునామా:** ఆర్/ఓ. ఎల్ఐజి-2, హౌస్ నెం. 176 కెపిహెచ్‌బి కాలనీ, కల్లూరుపల్లి, నెల్లూరు-524004, ఎ.పి. **మరియు** ఆర్/ఓ. 10/701, శాంతాపేట నాలం బిల్డింగ్స్, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524001 వద్ద కూడా.	ఉమ్మడి ఏరియాల్లో దామాషా వాటాతో పాటు ఏపి-524004, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, భుజభుజ నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, నెల్లూరు సిటీ, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ టి.ఎస్.నం.4, ఎల్ఐజి-2 హౌస్ నం.176, ఫేజ్-2 అసెస్మెంట్ నం.1031108602 యొక్క ఆస్తి మొత్తంగా. (ఏరియా కొలత. 1000 చదరపు అడుగులు) **హద్దులు:** తూర్పు: 20 అ॥ల రోడ్డు, పడమర: ఎల్ఐజి-2 హౌస్ నం.168, ఉత్తరం: ఎల్ఐజి-2 హౌస్ నం.177, దక్షిణం: ఎల్ఐజి-2 హౌస్ నం.175.	**06.09.2024** 06.09.2024 నాటికి **రూ.33,69,494/-** (ముప్పైమూడు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)

అందజేయబడని నోటీసు(లు)కు ప్రత్యామ్నాయంగా ఈ చర్య తీసుకోబడుచున్నది. ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోగా పైన డిమాండు చేయబడిన బకాయి మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీతో చెల్లించవలసిందిగా పైన ప్రస్తావించబడిన రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)/హామీదారు(లు) లకు సూచించడమైనది. మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి అందుబాటులో ఉన్న ఇతర పరిష్కార హక్కులకు భంగం కలగకుండా) సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తి స్వాధీనం చేసుకునేందుకు తదుపరి చర్యలు తీసుకోబడతాయి. పైన ప్రస్తావించబడిన ఆస్తులపై బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జి కలిగియున్నందున పైన పేర్కొన్న వ్యక్తులు ఎటువంటి అన్యాక్రాంతాలకు, థర్డ్‌పార్టీ ప్రయోజనాన్ని సృష్టించడానికి ప్రయత్నించరాదని కూడా సూచించడమైనది.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్, తేది : 18-10-2024

సం/- అధీకృత అధికారి,
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

ప్రమోషన్స్ లిస్టులో తప్పులను సరిచేయాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: డిఎంహెచ్ఓ ఆఫీసు సచివాలయ ఏఎన్ఎం గ్రేడ్ త్రీ పదోన్నతుల జాబితా విడుదల చేసిన సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్యని ఏపీహంస జిల్లా మహిళా విభాగం సెక్రెటరీ సుకన్య సచివాలయ ఏఎన్ఎం ప్రమోషన్స్‌లో విడుదల చేసిన లిస్టులో జాయినింగ్ డేట్, ర్యాంకింగ్స్ కొన్ని తప్పుగా పొందుపరచడం జరిగిందని అవి మార్పు చేయాలని రిమార్క్స్ కాలమ్స్‌లో వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు సంబంధించినవి సరైన ఆర్డర్లో అప్డేట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పదోన్నతుల విషయంలో సచివాలయ ఉద్యోగులకు సర్వీస్ పరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా, సవరించి పదోన్నతులు నిర్వహించడం జరుగుతుంది అని డాక్టర్ పెంచలయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ హంస జాయింట్ సెక్రెటరీ చాముండేశ్వరి నెల్లూరు రూరల్ తాలూకా మహిళా వింగ్ సెక్రెటరీ ఉమామహేశ్వరి, ప్రతిమారాణ, ఎం ఇంద్రజ, సురేఖ, సుమతి, అర్చన ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన డిఎంహెచ్వో డాక్టర్ పెంచలయ్యకి ఏపీ హంస గౌరవ అధ్యక్షులు డాక్టర్ వై వెంకటేశ్వర్లు, ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, జిల్లా జనరల్ సెక్రెటరీ బి.కమల్ కిరణ్ ధన్యవాదాలు తెలియజేశారు.

డీఎస్పీగా బాలసుబ్రమణ్యం బాధ్యతలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు నూతన డీఎస్పీగా వి.ఎస్. బాలసుబ్రమణ్యం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల సమయంలో డీఎస్పీగా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాసరావు కొద్దిరోజుల కిందట బదిలీపై వెళ్ళిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న సుబ్రహ్మణ్యంను నియమించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ అధికారులు ఆయనకు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.

ఎమ్మెల్యేని కలిసిన కమిషనర్

విశాలాంధ్ర - దగదర్తి : అల్లూరు నగర పంచాయతీ మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి.ఉమామహేశ్వరరావు గురువారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అల్లూరు నగర పంచాయతీలోని సమస్యలను త్వరతగతిన పరిష్కరిం చాలని ఎమ్మెల్యే కోరారు.

ట్రంకు రోడ్డులో రోడ్డు మీదే వర్షపు నీరు

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: తుఫాను ప్రభావంతో నెల్లూరులో కురిసిన భారీ వర్షాలు రోడ్లను అస్తవ్యస్తం చేశాయి. నెల్లూరు కార్పొరేషన్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. అయినా కొన్నిచోట్ల టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో రోడ్లమీద వర్షపు నీరు నిలిచిపోయింది. నగరంలోని ట్రంక్ రోడ్డులో సుందరయ్య విగ్రహం వద్ద రోడ్డు మీద నీరు నిలిచిపోయి ఉంది. కాలువలపై ర్యాంపులు నిర్మించి వర్షపు నీరు వెళ్లేందుకు అడ్డంకులు సృష్టించడంతో ఈ పరిస్థితి నెలకొంది. అదే విధంగా అమరావతి రెస్టారెంట్ వీధిలో కూడా నీరు నిలిచిపోయి ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందికరంగా మారింది. కాలువలపై రాంపులు, అడ్డంకులు తొలగించేందుకు చర్యలు తీసుకోకపోవడంతో ఈ పరిస్తితి నెలకొంది.

కావలి డివిజన్‌లో 243.2 మిల్లి మీటర్లు వర్ష పాతం

విశాలాంధ్ర -కావలి :జిల్లాలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో కావలి డివిజన్ పరిధిలో గురువారం 243.2 మిల్లి మీటర్లు వర్ష పాతం నమోదైందని కావలి ఆర్డీవో ఎం. వంశీకృష్ణ చెప్పారు. ఈ మేరకు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నమోదైన వర్షాపాతం వివరాలు... జలదంకి 34.6 మిల్లీ మీటర్లు, కావలి 48.4 మి.మీ, బోగోలు, 15.మి.మీ, కలిగిరి, 25.8.మి.మీ., వింజమూరు 23.6మి.మీ, దుత్తలూరు 18.6 మి.మీ, దగదర్తి 12.4 మి.మీ, అల్లూరు 10.2 మి.మీ, విడవలూరు 27.4మి.మీ, కొడవలూరు 27.2 మి.మీ గా నమోదైందని ఆయన తెలిపారు.

సాయిబాబాకు ప్రత్యేక అభిషేకాలు పూజలు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద సమర్పణ కార్యక్రమం చేశారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయ దాతలుగా కొండుపాలెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు చిట్టమూరు సుజనమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త చిట్టమూరు నరసారెడ్డి, కుమారులు హర్షవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

దర్గాగా ప్రభుత్వ భూమి కబ్జా -చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లి రెవిన్యూ గ్రామం సర్వే నెంబర్ 4 లో సుమారు 7 ఎకరాలుప్రభుత్వ భూమిని ఆక్రమించిన భూకబ్జాదారులు 1.సెంటు భూమి లక్ష రూపాయలుకి అగ్రిమెంట్ ద్వారా క్రయ. విక్రయాలు జరుపుతున్నట్లు ప్రజలు చెప్పున్నారు. భూమి అయ్యవారిపల్లి గ్రామానికి ఆనుకొని రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి మాలకొండ కి 3. కిలోమీటర్ల దూరంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ ఏపీఐఐసి నింజు కి 5 కిలోమీటర్ల దూరంలో. సింగరాయకొండ- మైదుకూరు 167. బి రోడ్డు పక్కన ఉండటంతో భూమికి రెక్కలు. రెవిన్యూ అధికారులు సదరు స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయటానికి వెళితే అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన భూ కబ్జాదారులు కర్రలు తీసుకొచ్చి రెవిన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయనీలేదని అయ్యవారి పల్లి గ్రామ రెవిన్యూ అధికారి వాపోయాడు. భూ ఆక్రమణదారులు రెవిన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించినప్పటికీ వారిపై ఎటువంటి కేసు పెట్టకపోవడం రెవిన్యూ అధికారుల పనితనానికి నిదర్శనం. ప్రభుత్వ భూములను కాపాడవలసిన రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తుండటంతో భూ కబ్జాదారులు రెచ్చిపోతున్నారు.ప్రభుత్వ భూములను ఆక్రమించిన భూకబ్జాదారులు ఎమ్మెల్యేతో మేము మాట్లాడాము. ఇక్కడ హెచ్చరిక బోర్డులు పెట్టొద్దని చెప్పడం గమనార్హం. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్, కందుకూరు డివిజన్ సబ్ కలెక్టర్ వెంటనే స్పందించి అయ్యవారిపల్లి గ్రామంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను పరిశీలించి రెవిన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయటంతో పాటుగా ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ ఆస్తులు.. ప్రజల ఆస్తులను కాపాడవలసినదిగా అయ్యవారిపల్లి గ్రామ ప్రజలు జర్నలిస్టు,సోషల్ యాక్టివిస్టు షేక్.హుస్సేన్ డిమాండ్ చేశారు.

ఎంఆర్‌పి రేట్లతో మద్యం అమ్మకాలు జరపాలి

విశాలాంధ్ర-ఉదయగిరి: నూతనంగా ప్రారంభమైన మద్యం షాపులలో ఎమ్మార్పీ రేట్లు మద్యం అమ్మకాలు జరపాలి ప్రభుత్వ నిర్ణయించిన రేట్లకు మించి అమ్మకాలు చేస్తే షాపులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రొవిషన్ సీఐ తన్నీరు లక్ష్మణ్ స్వామి హెచ్చరిం చారు. గురువారం ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని 12 మద్యం షాపులు ప్రారంభం అయ్యాయని తెలిపారు ఉదయగిరిలో రెండు షాపులపై స్థానికులు అభ్యంతరాలు తెలిపారని వాటిని పరిశీలించి తగు చర్యలు చేపడతామని తెలిపారు ప్రస్తుతానికి పట్టణంలో రెండు షాపుల యజమానులు తాత్కాలికంగా షాపులు ఏర్పాటు చేసుకొని మద్యం అమ్మకాలు సాగిస్తున్నారని అన్నారు ఎంపిక కాబడిన మూడు మద్యం షాపులు ప్రారంభమయ్యాయి అన్నారు. మద్యం యాజమానులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలను మించి విక్రయిస్తే అట్టి షాపులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిబంధన ప్రకారం మద్యం అమ్మకాలు జరపాలన్నారు గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లయితే ప్రొవిషన్ ఎక్సైజ్ సిబ్బందికి సమాచారం అందించాలని ప్రజలను కోరారు

జట్ల కొండూరు పంచాయతీ సమావేశం

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలం జట్లకొండూరు పంచాయతీ లో గురువారం సర్పంచ్ కట్టుమూరి నాగమ్మ అధ్యక్షతన పంచాయతీ మీటింగ్ సమావేశం నిర్వహించారు. కొత్తగ వచ్చిన పంచాయితీ సెక్రెటరీ ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. వైస్ ప్రెసిడెంట్ ఆవుల తులసి రామ్ యాదవ్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమం లు గురించి మాట్లాడారు. వార్డ్ సభ్యులు సమస్య లు వచ్చిన వాటిని పంచాయతీ లో తీర్మానం చేసి వాటిని చేయిస్తాము అని తెలుడం జరిగింది,ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రసాద్, వర్డ్ మెంబర్స్, బధిపూడి సురేష్, వెంకట రమణయ్య, భద్రయ్య, పద్మమ్మ, సచివాలయం సిబంది, స్కూల్ కమిటీ చైర్మన్, కట్టుమూరి శ్రీనివాసులు, కసుమూరు పెంచలయ్య పాల్గొన్నారు.

ట్రాఫిక్ కు అంతరాయం

విశాలాంధ్ర -రాపూరు : డక్కిలిలోని ప్రక్కన పల్లెల్లో వడ్లు లోడ్ తో వస్తు వెల్లంపల్లి రోడ్డు నుండి హైవె రోడ్డు పైకి వస్తూనే లారీ ముందు చక్రం ఇరిగి పోవడంతో ట్రాఫిక్ హై వె రోడ్డు పై కావడంతో ట్రాఫిక్ అంత రాయం జరిగింది.

అభినందన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: 2024 అక్టోబర్ 17 గురువారం కందుకూరు పట్టణములోని కోవూరు రోడ్డు నందు గల. జెసి మెడికల్ బోర్డింగ్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా ఉద్యోగ నియామకాల్లో తన శిష్యులు 50 మంది వివిధ ఎం ఎన్ సి కంపెనీ లలో ఉపాధి అవకాశాలు పొందిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా అభినందన కార్యక్రమం జరిగింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇన్స్టిట్యూట్ ద్వారా ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు తన అభినందనలు తెలుపుతూ ఈ ఇన్స్టిట్యూట్ పెట్టి ఇంతమంది విద్యార్థులకు ఉపాధి కల్పించినందుకు అంతేకాక రాష్ట్రంలో ఇది రెండవ ఇన్స్టిట్యూట్ అయినందున, మన నియోజకవర్గంలో ఏర్పాటు చేసినందున ట్రైనర్ చైర్మన్ జడ.చిన్నాని అభినందించారు. ఈ కార్యక్రమంలో గుర్రం మాల్యాద్రి, కందుకూరి మండల అధ్యక్షుడు మల్లేశ్వరరావు , అత్తోట హాస్పిటల్ డాక్టర్ రాంబాబు టి డి పి మహిళా నాయకులు ఏండ్లురీరి ఎస్తేరు , సినిమా డైరెక్టర్ ధను ఆశిష్ గారు, సూరపోగు రజనీకాంత్, భైస్సింగ్టన్, పాలేటి బాలాదిత్య. నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఎం ఇంటర్న్ షిప్ పథకం రిజిస్ట్రేషన్లు ప్రారంభం

- విశాలాంధ్ర కొండాపురం :: యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2024 బడ్జెట్లో ప్రకటించిన ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రిజిస్ట్రేషన్ ప్రక్రియ అక్టోబర్ 12 నుంచి ప్రారంభమైంది. దేశంలోని 500 అగ్రగామి కంపెనీల్లో ఏడాది పాటు ఇంటర్న్ షిప్ చేసేందుకు ఈ పథకం అవకాశం కల్పిస్తుంది. ఇందుకు 21- 24 ఏళ్ల మధ్య వయసు కలిగి పదో తరగతి, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, బి ఏ, బీఎస్సీ, బీకాం, బిసిఎ, బిబిఏ, బీఫార్మసీ మొదలైన కోర్సులు చదివిన అభ్యర్థులు అర్హులు. తల్లిదండ్రులు లేదా భార్య ,భర్తలు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నవారు, కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షల కంటే ఎక్కువ ఉన్నవారు, పూర్తి సమయం కోర్సులు చదువుతున్న వారు అనర్హులు. రిజిస్ట్రేషన్లు ఆన్ లైన్ ద్వారా అక్టోబర్ 25 వరకు చేసుకోవచ్చు. అక్టోబర్ 27 నుంచి నవంబర్ 7 వరకు అభ్యర్థులకు ఇంటర్న్ షిప్ చేయడానికి కంపెనీలను కేటాయిస్తారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.5,000 చొప్పున ఏడాదికి రూ.60 వేల ఆర్థిక సాయం, అదనంగా మరో రూ. 6వేలు గ్రాంట్, మొత్తంగా రూ.66వేలు అందుతుంది. అర్హులైన విద్యార్థులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలిందిగా సీనియర్ గణిత ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి తెలియజేస్తున్నారు.